


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

18 వ వసంతంలోకి

శనివారం 8 మార్చి 2025


## మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి

### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు
- మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు
- సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి
- విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం






నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు.సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు.

మిగతా 5లో

## గర్ల్స్ హాస్టల్లో స్పై కెమెరాల రహస్యం

- విల్లా నంబర్ 75 లో స్పై కెమెరాను గుర్తించిన విద్యార్థినీలు విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు నిందితుని విచారిస్తున్న పోలీసులు





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణారెడ్డిపేట మైత్రి విల్లాస్ లో– లక్ష్మి గర్ల్స్ హాస్టల్ లో శుక్రవారం నాడు స్పై కెమెరాలు వెలుగు చూసిన సంఘటన నెలకొంది. విద్యార్థులు హాస్టల్ గదిలో స్పై కెమెరాను గుర్తించారు, వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐ నాగలక్ష్మి సిబ్బందితో హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గదిలో ఉన్న స్పై కెమెరాను గుర్తించి అందులోని– పలు చిప్స్ –ను రికవరీ –చేసుకున్నారు. హాస్టల్– లో 35 మంది గర్ల్స్ ఉంటున్నట్లు తెలిపారు. హాస్టల్ ను నడుపుతున్న బండారు మహేశ్వర్ నుపలు– సెక్షన్ల –ప్రకారం కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

## బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు : కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 5లో

## భూసేకరణ వేగవంతం చేయాలి

### : జిల్లా కలెక్టర్ మను చౌదరి



మిగతా 4లో

# రెండేళ్ల బుడ్డోడికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు లో చోటు




కొండాపూర్ మేజర్ న్యూస్: అత్యధిక దూరం నడిచిన రికార్డు(పసి పిల్లల విభాగంలో) తెలంగాణకు చెందిన పల్వట్ల రుద్రాంష్ రెడ్డి నెలకొల్పినట్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 3 మార్చ్ 2025 న వెబ్ సైట్ నందు ప్రదర్శించింది. 22 నెలల 24 రోజుల వయస్సులో 47 నిమిషాల 36 సెకన్లలో 3.23 కి.మీ (2 మైళ్ళు) దూరం నాన్స్టాప్గా నడిచి రికార్డు సృష్టించాడు. పటాన్ చెరువు మండలం లోని ఇంద్రేశం లో నివసించే అపూరూప సత్యనారాయణ రెడ్డిలకు బాలుడు 4 మార్చ్ 2023న జన్మించాడు. చిన్నతనంలోనే ఈ రికార్డు సృష్టించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు యస్,నరేందర్ రెడ్డి మిక్కిలి హర్షం వ్యక్తం చేశాడు. ప్రతి రోజు తనతో పాటు వాకింగ్ కు వచ్చేవాడని ప్రకృతిని ఇష్టంగా వీక్షించడం ద్వారా బాలుడిలో ఉత్సాహం కలిగి,అభిరుచి ఏర్పడడం ద్వారా రికార్డు సాధ్య పడిందన్నారు. తన ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులు అనేక విజయాలు సాధించినప్పటికీ అతి చిన్న వయస్సులో జాతీయ స్థాయి రికార్డు నెలకొల్పడం ఎంతో ఆనందమన్నారు. ఇలా చెరిగిపోలేని జ్ఞాపకాన్ని కుటుంబానికి మనుమడు రుద్రాంశ్ అందించారని భవిష్యత్తులో ఇలాంటి రికార్డులు మరిన్ని కైవసం చేసుకునేల కృషి చేస్తానని తాతలు కిష్టా రెడ్డి, నరేందర్ రెడ్డి తెలిపారు.

# బిజెపి పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందగా విజయోత్సవ సంబరాలు



రాయపోల్ మేజర్ న్యూస్: ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఘనవిజయం సాధించిన సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో విజయోత్సవ సంబరాలు ఎలుకల్ బూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాష్ట్ర%శీ%లో అధికారం రావడానికి శుభపరిమాణం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బీజేపీ విజయం సాధిస్తుంది అని. కాంగ్రెస్ ప్రభుత్వంను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ బిజెపి పార్టీ అని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యెల్కల్ భూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి,వెంకటేష్,బర్కం శ్రీనివాస్, జాల లింగం, పేర్క ప్రసాద్, జాల అనిల్,వడ్లకొండ ప్రవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**-వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల -ప్రొద్దుతిరుగుడు సాగులో అధిక దిగుబడుల కొరకు మేలైన యాజమాన్య పద్దతులు , శిక్షణా**




రాయపోల్, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామం లో ప్రొద్దుతిరుగుడు సాగులో మేలైన యాజమాన్య పద్దతుల పై శిక్షణా కార్యక్రమం మరియు క్షేత్ర దినోత్సవం" నిర్వహించడం జరిగింది. డా. ఎస్. శ్రీదేవి, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల గారు ప్రసంగిస్తూ, సిద్దిపేట జిల్లాలో యాసంగి లో ప్రొద్దితిరుగుడు పంటను దాదాపు గా 11000 ఎకరాల విస్తీర్ణం లో సాగు చేస్తున్నారని అన్నారు. సిద్ధిపేట జిల్లాలో ప్రొద్దుతిరుగుడు పంట సాగు విస్తీరణం పెంచడం లో వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల యొక్క పాత్రని వివరించారు. అలాగే ప్రోదుతిరుగుడు పంట విస్తీర్ణం తగ్గడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకొని, పంట దిగుబడి పెరగడంలో విత్తన ఎంపిక, విత్తే పద్దతి, విత్తే దూరం, ఎరువులు మరియు నీటి యాజమాన్యం మరియు తాలు గింజలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి డా.పి.ఎస్.శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత, భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ లో, రాజేంద్రనగర్, డా. శశికళ, శాస్త్రవేత, డా. సెంథిల్ వేల్, శాస్త్రవేత, డా. డి. శ్వేత, శాస్త్రవేత్త (ఆగ్రో), వ్యవసాయ పరిశోధన స్థానం, ఇచ్చిన తిల్హన్ టెక్ సన్ హెచ్ 1 ప్రొద్దుతిరుగుడు రకంను పరిశీలించడం జరిగింది. చివరిలో ప్రథమశ్రేణి క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతులు పొలాలను సందర్శించి ప్రొద్దుతిరుగుడు పంటలో క్షేత్ర చేసారు. ఈ కార్యక్రమంలో నరేష్ వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి. కవిత తో పాటు మంతూర్ గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భవిష్యత్తు బిజెపి దే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సీట్లు కైవసం

## :జిల్లా కార్యదర్శి ఎల్లయ్య

కొండాపూర్ మేజర్ న్యూస్: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక గ్రామ పంచాయతీలు ఎంపీటీసీలు జడ్పిటిసి అన్ని స్థానాలు కైవసం చేసుకుంటామని జిల్లా బిజెపి కార్యదర్శి ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అంతా బిజెపి దేనని తెలిపారు నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారం చేపట్టిన నుండి ప్రపంచ దేశాలు మన దేశానికి ఎంతో గుర్తింపు వచ్చిందని అవినీతికి తావు లేకుండా పాలన కొనసాగుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై సంవత్సరం కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని విద్యావంతులు. పట్టభద్రులు ఉపాధ్యాయులు బీజేపీ ని అదరించరు . నరేంద్ర మోదీ సుపరిపాలన మరియు అబివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీని ఇంకా పటిష్టం చేస్తామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేదంటే భవిష్యత్తులో ఆందోళనలు చేపడతామని అన్నారు.

# మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత అందరిది



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మహిళలందరికీ సముచిత స్థానం కల్పించాలని తహశీల్దార్ గ్రేసీ బాయ్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలికల ప్రాథమీక పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులను పాఠశాల తరుపున సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిలు అన్ని రంగాలలో రాణించాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించడంతో పాటు అర్థికంగా ఎదగాలని, . ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, హెచ్ఎం చంద్రప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీవాణి, స్వప్నకుమారి. రామక్రిష్ణాగౌడ్ తదితరులున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని 5వతరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జి.హారిక,MEO జి.అవంతి,DEO M.లోకేష్,మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బి.సత్తయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థులు ప్రాథమిక స్థాయినుండే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం,సంభాషణ,నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడుతాయని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,స్వరూపరాణి,రామచంద్రం,శంకరయ్య,నాగరాణి,ప్రియలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి,బహుమతులు అందజేశారు.

# ఇన్స్పైర్ కు రాంపూర్ విద్యార్థి ఎంపిక



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండలం లోని రాంపూర్ ఉన్నత పాఠశాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దనేష్ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పైర్ అవార్డు ఎంపిక కావడానికి కృషి చేసిన గైడ్ టీచర్ అన్నారం అర్జున్ ను మరియు విద్యార్థి దనేష్ ను ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి ఉపాధ్యాయ బృందం ఈశ్వరయ్య, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ మరియు ఏఏపీసీ చైర్మన్ ఇందిర అభినందించారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. డీఈవోగా హర్షవర్ధన్, ఎంఈఓ గా జస్వంత్, హెచ్ఎంగా దివ్యశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్ఎం సుమంగళ, ఉపాధ్యాయురాలు శిల్ప పర్యవేక్షించారు.

# విద్యార్థులు ఉపాధ్యాయుల వేళ



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోదించడం జరిగింది. విద్యార్థులు పాఠశాల రోజు వారి కార్యక్రమాల గురించి అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం జరిగింది. ఈ విద్యార్థిలే ఉపాధ్యాయుల వేళలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అభివర్ధన్ మండల విద్యాధికారిణిగా వర్షిణి ప్రియా జిల్లా విద్యాధికారిగా మోహన్ వ్యవహారించారు. ఉపాధ్యయలుగా ఒక్క రోజు తోటి విద్యార్థిని విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పెంటం నవీన్ రాజ్ ఉపాధ్యాయులు లలిత రవీందర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కుటుంబంలో పుట్టి రాజకీయాల్లోకి..



మునిపల్లి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేళ సంఘం గ్రామానికి చెందిన కవేలి సత్యమ్మ – శంకరయ్య ముద్దుల కూతురు మీనాక్షి (15జూన్ 1980) లో జన్మించింది. అయితే ఆమె చిన్నప్పటి నుంచి రాజకీయాల్లో రావాలని ఉత్సాహం ఉండేది. దీంతో ఇదే మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన పైతర సాయికుమార్ ను 1995లో వివాహం చేసుకుంది. అయితే అప్పటికే పైతర సాయికుమార్ కుటుంబం రాజకీయాల్లో ఉండడంతో మీనాక్షి సైతం రాజకీయాల్లో రావాలనే ఉత్సాహం మరింత పెరిగింది. తనకు చిన్నప్పటినుండి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఉండేది. దీంతో 2006లో మండల జెడ్పిసిగా బరిలో నిలిచినప్పటికీ ఓటమి పాలయ్యారు. ఓటమి చవిచూసినప్పటికీ వెనుకడుగు వేయకుండా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో అవకాశం కోసం వేచిచూచింది. దీంతో ఆ అవకాశం రావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019లో మండల జెడ్పిటిసి గా బరిలో నిలిచి గెలుపొందారు. ఐదేళ్లపాటు మండల ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు బయటకి వచ్చి మగవాళ్ళతో సమానంగా పోటీ పడుతూ చదువుతూ ఉద్యోగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం మహిళలందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల మెరిట్ తో నైపుణ్యాలు

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు గీతం విశ్వవిద్యాలయం ఇండస్ట్రియల్ కాంక్లేవ్ 2.0 వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణుల సూచన నిరంతర విద్యార్థిగా నైపుణ్యాల పెంపుదల పొందడం తప్పనిసరి సృష్టికర్త పెరుగుతున్న ఆటోమేటిక్ ప్రపంచంలో ఉండటానికి నిరంతర నైపుణ్యాల పెంపకాల తో పాటు– మార్పును– అందుకు తప్పనిసరి అని వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణులు సృష్టికరించారు.

పరిశ్రమ ,విద్య సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించాలని యేజనతో గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ లోని గైడెన్స్ సెంటర్ సిజిసి గీతం ఇండస్ట్రీ 2.0 ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం విద్యను క్రియాశీలమైన పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మార్చడం అనే అంశంపై నిర్మర్తి ప్రశాంత్ , హుస్సేన్ రాజేష్ కూడిన ప్యానల్ చర్చించింది. పరిశ్రమ యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న డిమాండ్లను తీర్చడానికి




పట్టభద్రులలో సాఫ్ట్ సిల్క్ అనుకూలత ఆలోచనలు అభివృద్ధి చేయవలసిన అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో రామశాస్త్రి సిజిసి డైరెక్టర్ డాక్టర్ కె మమత విద్యార్థులు అధ్యాపకులు నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సెల్ఫ్ గవర్నమెంట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులు డీఈవో, ఎంఈఓ, హెచ్ఎం పాత్రల్లో అద్భుతంగా రాణించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అంజయ్య ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, కోటేశ్వరమ్మ, సౌజన్య దేవి, వరలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. నల్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలో....జిన్నారం మండలంలోని నల్తూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడంపై విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంచి ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు అబ్దుల్లా, హేమలత, రఫీ, దయాకర్, మీనా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మార్చి 8న

## మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి : జడ్పీ సీఈఓ ఎల్లయ్య



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని జడ్పీ సీఈఓ ఎల్లయ్య తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో జడ్పీ సీఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సీఈఓ ఎల్లయ్య, కార్యాలయ ఉద్యోగులు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళామణులు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించేందుకు.. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సమగ్రాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కార్యాలయ ఇతర అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనతోనే గుర్తింపు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: ఉపాధ్యాయులు చేసిన ఉత్తమ బోధనతోనే విద్యార్థుల్లో గుర్తింపు లభిస్తుందని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. ఉత్తులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవం తో పాటు ఉపాధ్యాయులు దశరథ్, ప్రతిభాభారతి, భార్గవ్ లకు వీడ్కోలు సమావేశం నూతన ఉపాధ్యాయులు మల్లప్ప, శేఖర్లకు స్వాగత సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కడ పని చేసిన విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఎన్ విజయ్ కుమార్, హెచ్ఎం. ఏం సంగమేశ్వర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులేఉపాధ్యాయులై




దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైశుక్రవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్ గా ఎస్ హిమాష్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్గా సిహెచ్ ప్రణీత్ డీఈఓ ఎస్ శివాని రెడ్డి ఎం ఈ ఓ గా జే రుచిత ప్రధానోపాధ్యాయులు ఎం జాన్ మణిదీప్ బాధ్యతలుగా నిర్వహించారు . కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు ఉపాధ్యాయుల విలువ గొప్పతనం చెప్పడం జరిగింది. మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతులను అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి షరీఫ్ ప్రధానోపాధ్యాయులు గణపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలిగా వర్ష అక్షిత. ఉపాధ్యాయులుగా ప్రణవి, దీపిక. చందు. దినేష్ .హర్షవర్ధన్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విట్టల్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యాయులు ప్రసూన, గోపి. మాధవీలతలు పర్యవేక్షించారు.

## పబ్లిక్ ప్రకటన

సంగారెడ్డి పట్టణ ప్రజలకు గృహ యజమానులకు తెలియజేయడమేమనగా 2024–2025 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున 24–25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఇంటి పన్ను, నల్ల బిల్లులు, వాణిజ్య సముదాయాల బిల్లులు మరియు ఆస్తి పన్ను పాత బకాయాలు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పలగలరని మునిసిపాలిటీ సంగారెడ్డి పట్టణ ప్రజలకు కోరడమైనది

ఇట్లు
కమిషనర్
పురపాలక సంఘం సంగారెడ్డి.

# భూసేకరణ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి

● తాసిల్దారులతో సమీక్షా సమావేశం ● పదవ తరగతి పునాది లాంటిది

● పాఠశాలకు మంచి పేరు తేవాలి ● ఏకాగ్రతతో చదవాలి ● కంప్యూటర్ ల్యాబ్ పరిశీలన

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శుక్రవారం రోజున పర్యటించారు. ఆక్కన్నపేట మండల కేంద్రంలోని రైతూ వేదికలో పార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి పైలెట్ ప్రాజెక్టు గా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సిఈఓ మరియు డైరెక్టర్లు మరియు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వచించారు. ఎఫ్ బి ఓ లను వ్యాపార లావాదేవీలు, బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలను అందించడం కోసం క్రీషి కల్ప ఫౌండేషన్ వాళ్ళ పనితీరును అడుగుతూ వారు నిర్ణీత వ్యవధి లోపు మార్కెట్ సౌకర్యాలను పూర్తి స్థాయిలో నేర్చుకుని స్వతహాగా చేయగలగాలన్నారు. స్థానికంగా ఏం పంటలు పండిస్తున్నారనే విషయాలను తెలుసుకుని రాష్ట్రం లో వివిధ మార్కెట్ లో




ధరలను గూర్చి మరియు అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు గుర్తించి మనం ఎలాంటివి పంటలను ఎగుమతి చేయడం లాంటి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. ప్రసిద్ధ ఎఫ్ బీ ఓ అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలవాలన్నారు. స్టార్ట్ అప్ కంపెనీలు అందుబాటులోకి ఉన్నవాటిని స్థానిక అవసరాల మేరకు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క డైరెక్టర్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు ఏది పెడితే బాగుంటదో అన్వేషణ చేయాలని సూచించారు.

ఆక్కన పేట మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో నిర్మాణ్ సంస్థ వాళ్ళ



సౌజన్యంతో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న కంప్యూటర్ ల్యాబ్ పనులను పరిశీలించారు. ల్యాబ్ పనులు దాదాపు పూర్తిగా వచ్చాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున వచ్చే ఏడాది అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందానికి తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న పలు సౌకర్యాలను తెలుపుతూ ఆయా తల్లిదండ్రులను ప్రేరేపించి ముఖ్యంగా ఈ పాఠశాలలో కాకుండా వేరే ఒక పాఠశాలలో పిల్లలు పంపించేందుకు గల కారణాలను వారి నుండి రాబట్టాలని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు కాసేపు ముచ్చటించారు అతి త్వరలో బోర్డు ఎగ్జామ్ ఉన్నందున ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని తెలిపారు. ఒత్తిడి గురికాకుండా ఉండాలంటే చదివిన సబ్జెక్ట్ క్షుణ్ణంగా ఏకాగ్రతతో చదవాలని పై స్థాయిలో వెళ్ళడానికి 10వ తరగతి ఒక పునాది లాంటిదని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి విధంగా చదవాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు.

హుస్నాబాద్ ఐఓసీలో హుస్నాబాద్, కోహెడ మండలాల్లో రంగనాయక సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల యొక్క కాలువల భూసేకరణ నేషనల్ హైవే పనులు ఆగిన చోట భూసేకరణ, హుస్నాబాద్ లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాల భూసేకరణ గురించి ఆర్డీవో రామ్మూర్తి మరియు తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు.

# నీట్ పరీక్ష కేంద్రాల పరిశీలన

✦ పరీక్ష నిర్వహణకు జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలు ✦ జిల్లా నుంచి 1000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ పట్టణంలో నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ఏరియాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధ్యాన్చంద్ చౌరస్తా వద్ద ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాల, స్టేడియం దగ్గర ఉన్న తెలంగాణ గురుకుల పాఠశాల అదనపు ఎస్పీ మహేందర్, డీఈవో రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ...మే 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. జిల్లా నుంచి (1000) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష కు హాజరవుతున్నందున



పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులను స్వయంగా సందర్శించి పరిశీలించామన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు విశాలమైన గదులు గాలి, వెలుతురు తో పాటు కూర్చొని పరీక్ష



వ్రాసేందుకు బెంచీలు, కుర్చీలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించామన్నారు. భద్రత దృష్ట్యా ప్రహారి గోడ. విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలల సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ







మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రోజున విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.గత రెండు రోజులుగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠ్యాంశాలు బోదిస్తూ పలువురి మన్ననలను పొందారు.అనంతరం ఏర్పాటు సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ చిన్న వయస్సులో ఉపాధ్యాయుల పాత్రను పోషించిన చిన్నారులను అభినందించారు.సమాజంలో గురువు స్థానానికి విలువ కట్టలేమని అన్నారు.మట్టి ముద్దల్లా ఉన్న చిన్నారులను మెరిసే మానిక్యంలా తయారు చేసే గొప్ప తనం ఉపాధ్యాయులదని అన్నారు.తల్లి దండ్రుల ఆశలు నెరవేరేలా విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా రాణి%శీ%చాలని సూచించారు.ఉపాధ్యాయులు అందిస్తున్న అంశాలను పాటించాలని కోరారు.బెస్ట్ టీచర్ గా ఎంపికైన ఆలీషా ను ప్రత్యేకంగా అభినందిస్తూ బహుమతిని అందజేశారు.అనంతరం సబ్జెక్టుల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుతారి ఆంజనేయులు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మంచాల సంపత్ ఉపాధ్యాయులు తిరుమల రాణి, బాలమణి, మంగ, స్వప్న, తార తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై కాంగ్రెస్ నేతల ఫైర్

## అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానన్న నేతలు...



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పై చేసిన అనుచిత -వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణంలోకి - తీసుకొని- ఎమ్మెల్యే వైఖరిపై కాంగ్రెస్ నేతలు తప్పుపడుతూ అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా- సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి- చంద్ర రెడ్డి మాట్లాడుతూ... గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్యారా నగర్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్- సమస్యను పరిష్కరించాలని గుమ్మడిదల మండల- కేంద్రంలోని ప్రజలు జేఏసి నాయకులు అందరూ- కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలవడంతో వారు జేఏసీ నాయకులపై అలాగే గుమ్మడిదల మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులపై దుర్భాషలాడినారు, కావున కాంగ్రెస్ పార్టీలో ఉంటూ -కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్యే తీవ్రంగా మండి-పడడం తో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు
- మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు
- సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి.
- విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి.




**చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం:**
అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా పెంచాలన్నారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు.

**ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి:**
ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు పోషకాహారం అందిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలికలకు సరైన పోషకాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు పోషకాహార లోపం కారణంగా మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి సరైన పోషకాహారం అందించేలా అంగన్వాడి కేంద్రాల ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉ ఒదన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు : కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు తీరు బెష్ అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో స్టేడియం వద్ద గల తెలంగాణ బాలికల గురుకుల కళాశాలలో ప్రీ ఫైనల్ పరీక్ష రాస్తున్న పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు, తదుపరి మెనూ అమలుతీరును పరిశీలించిబాలికలతో మమేకమై , వారితో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,విద్యా బోధన,అంశాలను ప్రశ్నలతో పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యసాధన శ్రమించాలి.భయం వీడి.. పట్టుదలతో చదవాలి. ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్ అని అన్నారు.పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి:చేర్యాల సిఐ ఎల్ శ్రీను



మద్దూర్/మేజర్ న్యూస్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐఎల్ శ్రీను అన్నారు. మండలంలోని జాలపల్లి గ్రామంలో పోలీస్ కళాజాత బృందం చే కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల సిఐఎల్ శ్రీను ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల బారిన ఎవరు పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామాలలో పిడిఎస్ రైస్ ఇసుక గంజాయి డాగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మూఢనమ్మకాలు రోడ్డు ప్రమాదాలు గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, మాజీ ఉప సర్పంచ్ రాగుల సంపత్ పోలీస్ కళాజాత బృందం సభ్యులు ఏఎస్ఐ విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎవరిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు

- నాపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు మానుకోండి
- ఫ్యాబ్రికేటెడ్ వీడియోలతో దుష్ప్రచారం
- ప్యార నగర్ డంపింగ్ యార్డ్ విషయంలో ప్రజలకు
- సంపూర్ణ సహకారం అందిస్తాం

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డంపింగ్ యార్డ్ విషయంలో స్థానిక -జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో తాను -కాంగ్రెస్ పార్టీ పై- అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ- ఒక వీడియో వైరల్ కావడంపై ఆయన స్పందించారు.
డంపింగ్ యార్డ్ విషయంలో జేఏసీ- నాయకులతో మాట్లాడుతూ పార్టీలకు- అతీతంగా -ప్రతి ఒక్కరూ గుమ్మడిదల మండల కేంద్రము ప్రజలకు సంపూర్ణ మద్దతు అందిస్తానని -వారికి సూచించడం జరిగిందని- తెలిపారు. ఈ క్రమంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత -వ్యాఖ్యలు చేశారంటూ ఒక వీడియోను సృష్టించి కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ప్రచారం చేయడం- పట్ల- ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.తన వివరణతో పాటు కనీసం అందులో పాల్గొన్న వారి వివరణ తీసుకోకుండా వ్యక్తిగత- ప్రతిష్టను- దెబ్బతీసేలా వార్తలు ప్రచారం చేయడం- నాపై బురద చల్లడం సరైన పద్ధతి కాదు అని ఇలాంటి విషయాలు మానుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.
ఫ్యాబ్రికేటెడ్ వీడియోలతో దుష్ప్రచారం చేస్తున్న వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు.

# ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్

- బి ఆర్ ఎస్ స్ ఎమ్మెల్యే లతో సమావేశం
- తాజా రాజకీయ పరిణామాలు, - ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం - భారీ బహిరంగ సభకు ప్లాన్



మార్కుకు మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటారని తెలుస్తోంది. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీశ్ రావు, కవిత, పద్మారావు, నిరంజన్రెడ్డి, తలసాని శ్రీనివవాస్ యాదవ్, జగదీశ్ రెడ్డి, పువ్వాడ అజయ్ తదితర ముఖ్య నేతలుహాజరయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించినట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరిం చాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగసభను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఏప్రిల్ 10న హైదరాబాద్ లో బీఆర్ఎస్ ప్రతినిధులు సమావేశం ఉంటుందని తెలిసింది. సిల్వర్ జూబ్లీ పేరుతో హైదరాబాద్ లేదా వరంగల్లో బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు.
ప్రభుత్వ తీరునుఎండగడుతారు.. చాలా రోజుల తర్వాత గులాబీ బాస్ కేసీఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఎస్ఎల్బీసీ, కాళేశ్వరం, అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును సభ సాక్షిగా ఎండగ డతారని అంటున్నారు. దమ్మంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి కేసీఆర్, అంటూ కాంగ్రెస్ నేతలు సవాల్ చేయడం.. మరోవైపు బీఆర్ఎస్ అధినేత సభకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం.. అనర్హత హెచ్చరికలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లేందుకు కారణాలుగా చెయితున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా మూడుసార్లు మాత్రమే తెలంగాణ భవన్లో సమావేశాలు జరిగాయి.

# విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచుతాయి

## మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి

మేజర్ న్యూస్,నంగునూర్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో కూడిన శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకునేందుకు శాస్త్ర,విజ్ఞాన ప్రదర్శనలు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నర్మెటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల సముదాయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో జడ్.పి.హెచ్.ఎస్ నర్మెటతో పాటు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో



ఉన్న ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొని 90కి పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. వీటిలో వ ర్యా వ ర ణా ని కి స ం బ ం ధి ం చి న ప్రదర్శనలు, వర్షపు నీటి వినియోగం, సోలార్ విద్యుత్ తయారీ, దాని ఉపయోగం మంచినీటి శుద్ధి విధానం తదితర సృజనాత్మకమైన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిట్స్ ను కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు శాస్త్రీయ పరిశీలన దృష్టి తో వీక్షించారు. అనంతరం నిర్వహించిన ముగింపు సమావేశంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేశ్, నాగర్జునరెడ్డి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుశాంత్, బండారి ప్రసాద రెడ్డి, ఎనగందుల మనీష్ కుమార్, కత్తుల రాంరెడ్డి, సింగాబట్టు రామరాజు, సువర్ణ, స్రవంతి, రవి, లక్ష్మినరసయ్య తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకొనేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ దోహదం చేస్తుందని చెప్పారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడానికి ఈ కార్యక్రమాలు తొడ్పడుతాయని తెలిపారు. విద్యార్థులను శాస్త్రీయ ఆలోచనల వైపు అడుగులు వేసే విధంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎగ్జిబిట్స్ లో పాల్గొన్న విద్యార్థి



రేపటి తరానికి ప్రతినిధులనీ, శాస్త్రసాంకేతిక రంగాల్లో ప్రతిభను చూపి దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపించెందుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రశ్న నుంచే అన్వేషణ మొదలై ఆవిష్కరణలకు దారి తీస్తాయని చెప్పారు. అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగర్జునరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనల ద్వారా పొందిన జ్ఞానాన్ని మరింత విస్తృతం చేసుకుని శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పారు. గట్ల మల్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం వలన విద్యార్థుల్లో నిగూఢమైన శాస్త్రీయమైన ఆలోచనను బయటకు తీయడం ద్వారా వారికి సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రూపొందడానికి ఇది ఒక చక్కటి కార్యక్రమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు ఎ.సత్యనారాయణ, గణపతి, అశోక్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, కనకయ్య, హనుమాండ్ల జనార్దన్ రెడ్డి, అశోక్, త్రివిక్రమ్ శర్మ, సత్యనారాయణ, మంగమ్మ, పర్వేజ్, సీఆర్పీలు రేణుక, పవన్, వెంకటాపూర్, మైసంపల్లి, ఖానాపూర్, ఆంక్షపూర్, అప్పలాయచెరువు, మాగ్ధంపూర్, తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, నర్మెట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు లు పాల్గొన్నారు.అనంతరం ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ ప్రదర్శన పాల్గొన్న పాఠశాలలకు జ్ఞాపికలను అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి నిధులు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రాయికోడ్,సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే పేదల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య శుక్రవారం నాడు పేర్కొన్నారు మండల పరిధిలోని ఆదర్శ గ్రామంగా ఎంపికైన నాగ్వార్ గ్రామంలో నూతనంగా మంజూరైన ఇళ్ల నిర్మాణానికి మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, ఎంపీడీవో ఎంపి షరీఫ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు తో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయలేదని గత పది సంవత్సరాల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇండ్లు మంజూరు చేసిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే మళ్లీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. నాగ్వార్ గ్రామంలో అర్హులైన50 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని



గ్రామాలలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. ఈయొక్క కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, ఉప్పరి విట్టల్, జీ విట్టల్, పందరి, శ్రీనివాస్, సాదత్ పటేల్,అనిల్, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ఎస్పీగా పరితోష్ పంకజ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా కొత్త ఎస్పీగా పరితోష్ పంకజ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 2020 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి పరితోష్ పంకజ్ ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓఎస్డీ (ఆపరేషనల్ నిఘా విభాగం) బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి ఆయన సంగారెడ్డి జిల్లాకు బదిలీపై రానున్నారు.సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయ వర్గాల సమాచారం మేరకు, కొత్త ఎస్పీ శనివారం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో తన అనుభవాన్ని ఉపయోగించి సమర్థవంతమైన పాలన అందిస్తారని పోలీస్ వర్గాలు ఆశిస్తున్నాయి.

సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ బదిలీ..సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా నియమించినట్లు అధికారులు వెల్లడించారు.సంగారెడ్డి జిల్లా ఎస్పీగా పనిచేసిన సమయంలో రూపేష్ నేర నియంత్రణ, ప్రత్యేకించి గంజాయి, గుట్కా అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. అక్రమ వ్యాపారులను ఎదుర్కొనేందుకు కఠిన చర్యలు తీసుకున్న ఆయన, జిల్లా పోలీసు శాఖను సమర్థంగా నడిపారని సహచర అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రూపేష్ మాట్లాడుతూ, "సంగారెడ్డి జిల్లాలో అందించిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి. ఇక్కడి ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను" అని పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి న్యాయవాదులందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తులు, మహిళా న్యాయవాదులు మరియు మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి" అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రధాన జిల్లా న్యాయమూర్తి భవాని చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అంతేకాకుండా, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, రమేష్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామొద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్, విజయ్ కుమార్ తదితర న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి:జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర అధ్యక్షతన,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమము ను జిల్లా కోర్టు సంగారెడ్డి నందు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీ చంద్ర మట్లాడుతు అన్ని రంగాలలో మహిళల పాత్ర గొప్పది.జిల్లా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళా దినోత్సవంనేడు అన్ని రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారు. సమాజంలో లైంగిక దాడులు, హత్యాచారాలు, లైంగిక దోపిడీ, వరకట్నం వంటి సమస్యలను వెంటాడుతుంటాయి . వీటిని పరిష్కరించేందుకు మహిళలకు రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. మహిళలు సోషల్ మీడియాకు తగినంత దూరంగా ఉండాలి. కొత్త పరిచయాలతో అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కల్పిస్తున్నాము. మహిళలకు ఎటువంటి న్యాయం కావాలన్నా కోర్టులో ఉచితంగా న్యాయం పొందవచ్చును మహిళలు ధైర్యంతో ముందుకు వెళ్లాలి. మహిళలకు అన్ని రంగాలు అద్భుత అవకాశాలు కల్పిస్తున్నాయి.వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

ఈ కార్యక్రమము జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. భవానీ చంద్ర ,మొదటి అదనపు %ూ% సెషన్స్ జడ్జి కె. జయంతి , మూడవ అదనపు %ూ% సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి , రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి .డా.పి.పి.కృష్ణార్జున్ , సెక్రటరీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ .బి.రమేష్ మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువకు రైతులు సహకరించాలి – రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి



కోహెడ మేజర్ న్యూస్: గౌరవెల్లి ప్రాజెక్టు కింద కాలువ నిర్మాణ పనులకు భూములు కోల్పోతున్న రైతులు ప్రభుత్వానికి సహకరించాలని హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని వింజపల్లి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువను ఉద్దేశించి రైతులకు అవగాహన కల్పించారు. రైతుల బావులు, బోరు బావులు, చెట్లు, తదితర వాటికీ ప్రత్యేక పరిహారం అందిస్తామన్నారు. ప్రాజెక్టు ముంపు బాధితులకు ఎలాగైతే పరిహారం అందిందో అదే విధంగా కాల్వతో భూమి కోల్పోయిన రైతులకు ఇప్పటి మార్కెట్ రేటు విలువకు మూడిరతలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే రైతుల నుండి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న ఆఫీసులో కానీ నేరుగా కానీ కలవవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేఖ, ఏసీపీ వాసాల సతీష్, భూసేకరణ నాయబ్ తహశీల్దార్ అరవింద్, గిర్దావర్ ఎల్లయ్య, డీటీ దేవేంద్ర,సర్వేర్ జైపాల్ గౌడ్,రెవెన్యూ అధికారులు, పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

### తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి

మర్కూక్ మేజర్ న్యూస్: మండలంలోని యూసఫ్ ఖాన్ పల్లి గంగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.యూసఫ్ ఖాన్ పల్లి గంగాపూర్ గ్రామానికి చెందిన అబ్బసాని మల్లవ్వ కు 24000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, మాజీఉపసర్పంచ్ జగదీష్ నాయకులు బాలరాజు తో కలిసి అందజేశారు.



## సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు

*- మట్టి నింపిన టిప్పర్లను పట్టుకున్నా, పోలీసులు మరియు ములుగు పోలీసులు*

*- ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకున్న పోలీసులు*



గజ్వేల్ మేజర్ న్యూస్: ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ రవాణా చేయుచున్న టిప్పర్లను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, ములుగు పోలీసులు మట్టిని తరలిస్తున్న వారు దేశబోయిన బాలనర్సింలు తండ్రి మల్లయ్య, నివాసం ములుగు. ధనియాల రమేష్ తండ్రి కిష్టయ్య, నివాసం అచ్చాయపల్లి, మండలం ములుగు. పై నిందితులిద్దరూ %ూ08జీ-7043, ూ09జ్గ%-8354, టిప్పర్లల్లో ఇండస్ట్రియల్ పార్క్ తునికి బొల్లారం గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు ములుగు పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. ములుగు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా



చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా మరి ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# మేను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

### గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: విద్యార్థిని,విద్యార్థులకు మేను ప్రకారమే భోజనం అందించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మరియు మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ లు పేర్కొన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని బాలికల గురుకుల పాఠశాల, మోడల్ పాఠశాల, కేజీబీవీ విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయాల్లో నీ ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డులను పరిశీలించారు. ముందుగా అల్లాపూర్ చౌరస్తాలోని బాలికల విద్యాలయం లో విద్యార్థులకు వండిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. తదనంతరం కేజీబీవీ, మోడల్ స్కూల్లోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తప్పకుండా అందించాలని సూచించారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో విద్యాలయాలలో కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. తమ పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని పలువురు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విన్నవించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కు నివేదించి సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు. అనంతరం బీసీ హాస్టల్ లోని పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్సిల్లు ,తదితర సామాగ్రిని అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎ షరీఫ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దత్తురాని, హాస్టల్ వార్డెన్ శారద, మోడల్ స్కూల్ సిబ్బంది రవీందర్, పవిత్రన్ ,విజయ్, మంజుల రాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం

## జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం రాంపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు రాంపూర్ గ్రామాన్ని చేర్యాల మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు పేదల కల అని కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజా మల్లేశం చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ పి ఏ సీ యస్ చైర్మన్ మెరుగు కృష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగా రాకేష్ కృష్ణ అందె నాని బాబు కర్క సంతోష్ రెడ్డి బూమాని బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కనుకయ్య రంగు శివశంకర్ రంగు తిరుపతి ఆకుల రాజు మేడిచెల్మి రాకేష్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో ఐదు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన నారదాసు రమేష్ కుటుంబానికి గ్రామ రాజకీయ చర్చ వేదిక వాట్సాప్ గ్రూప్ సభ్యులు 50వేల రూపాయలు 125 కిలోల బియ్యం శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ చర్చ వేదిక గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ రాజకీయ చర్చ వేదిక గ్రూపు ద్వారా స్పందించి సహకరించిన గ్రామస్తులకు యువకులకు గ్రూప్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మృతుని కుటుంబానికి ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారం అందిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాగిలాపూర్ రాజకీయ చర్చా వేదిక వాట్సాప్ గ్రూప్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రేగోడు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రేగోడు ప్రాథమిక పాఠశాల తో పాటు మండలంలోని కొత్వాల్ పల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఐదో తరగతి లో చదివే విద్యార్థిని, విద్యార్థులు ఒకరోజు అధికారులుగా, ,ఉపాధ్యాయులుగా తరగతి గదిలో పాఠాలను బోధిస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ బోధన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు గా ఇమ్రాన, జాయింట్ కలెక్టర్లు అల్తామష్, జ్ఞానేశ్వర్, డీఈఓ బస్వవ చైతన్య,ఎంఈఓ విక్రమ్, కాంప్లెక్స్ హెచ్ఎం అశ్విని స్కూల్ హెచ్ ఎం.శివ తేజ పిఈటి కృపకర్, ఉపాద్యాయులుగా అభినయ్, గౌతమ్, నిఖిల్, ఫైజ్, అయాన్ ఖురేషీ, సాకేత్, నక్షత్ర, తేజస్విని ఆఫసన, దివ్య,రిశిక, అశ్విని, ఒక్కరోజు స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థిని విద్యార్థినిలు తమ విధులను నిర్వహించి విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు ఆకట్టుకున్నారు .ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు అంజి బాబు, ప్రధానోపాధ్యాయులు సరస్వతి, ఉపాధ్యాయులు మోహన్ ,వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిన ఎమ్మార్పీఎస్ డప్పుల మహా ప్రదర్శన



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకై కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఈనెల తొమ్మిదిన 200 డప్పుల మహా ప్రదర్శన ఉంటుందని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిన్నరాజుగాని కిషన్ తెలిపారు ఈ కార్యక్రమానికి కుకునూరుపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున మాదిగలు ఉప కులాలు సభ్యులు పాల్గొని డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలనికోరారు.

